జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
ఆల్ తెలుగు ప్రజా పార్టీ - ATPP
సంపుటి 16 సంచిక 88 విశాఖపట్నం సోమవారం 20 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## రాజకీయ పార్టీలు..
# సురక్షితమైన పాలన అందించాలి

అమరావతి, ప్రజాపాలన బ్యూరో: రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఈ రెండిటిని సమన్వయం చేసుకుని పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ రాష్ట్రాన్ని పాలించాలి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కక్ష రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి, వ్యవస్థల నిర్వీర్యం కాగా, ప్రజాధనం దోపిడీ జరుగుతుంది. , అధికార పార్టీ నేతలు ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. అధికారంలో ఉన్న నాయకులు ఆడింది ఆటగా, వారు చెప్పిందే శాసనంగా కొనసాగుతోంది. వ్యక్తిగత స్వేచ్ఛ హరించి వేయ బడుతుంది. ప్రజలకు రక్షణ కల్పించలేని ఈ పాలకులపై, ఈ వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి రోజు రోజుకూ పెరిగిపోతుంది. ముఖ్యమంత్రి పైనే దాడి జరిగితే నాలుగు సంవత్సరాలుగా కోడి కత్తి కేసు కొలిక్కి రాలేదు. సొంత బాబాయ్ ని హత్య




చేసిన నిందితుల ఆచూకీ నేటికీ తేలలేదు. ఇక ప్రజల భద్రత ఏలా ఉంటుందో ఇట్టే తెలిసిపోతుంది. ప్రత్యేక రాష్ట్రం గా తెలంగాణ వేరుబడ్డ తర్వాత అష్ట కష్టాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి స్పెషల్ ప్యాకేజీ తీసుకొస్తానని చెప్పిన పాలకులు మాట నిలబెట్టుకోలేక పోగా, నమ్మించి మోసం చేసిన ఆ పార్టీ తోనే అంటకాగుతున్నారు . రాష్ట్ర ప్రయోజనాల కంటే వీరు స్వంత అవసరాల కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదీ లా ఉంటే ప్రపంచ దేశాల్లోనే ప్రధాన నగరాలను తలదాన్నే లా రాష్ట్ర రాజధానిగా అమరావతిని తీర్చిదిగుతానని కోట్లు ఖర్చు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఇపుడు అమరావతి ఆగమైపోయింది. రైతులు రోడ్డెక్కారు. ఆందోళన లతో రాష్ట్రం అట్టుడుకుతుంది. రాష్ట్రం లో స్వేచ్ఛ వాతావరణం లేకపోవడంతో భారీ కంపెనీలు , పరిశ్రమలు రాష్ట్రానికి రావడం లేదు. దీంతో నిరుద్యోగం తాండవం చేస్తుంది. రాష్ట్రంలో అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా , జనసేన అయినా ,కేంద్రంలో ఉన్న బిజెపి అయినా ఈ పార్టీలన్నీ ఒకే తాను ముక్కలని ప్రజలు గ్రహించేశారు. ఈ నేపథ్యంలో ఇలాంటి పాలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మరో పార్టీ ఆవిర్భవించాలని, సంక్షేమాన్ని , అభివృద్ధిని ప్రజలకు అందించాలని కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ ప్రజలకు రక్షణగా నిలవాలని కోరుకుంటున్నారు.

## చంద్రయాన్-4కి
# ఇస్రో సన్నద్ధం..




పుణే, నవంబర్ 19: చంద్రయాన్-3 విజయవంతమైన నేపథ్యంలో మరో రెండు లూనార్ మిషన్లకు ఇస్రో సిద్ధమవుతున్నది. లూపెక్స్, చంద్రయాన్-4 ప్రాజెక్టుల ద్వారా 350 కేజీల ల్యాండర్‌ను చంద్రుడి 90 డిగ్రీల ప్రాంతంలో(చీకటి వైపు) ల్యాండ్ చేయడానికి, శాంపిల్ రిటర్న్ మిషన్ ప్రయోగానికి పనిచేస్తున్నామని అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ వెల్లడించారు. శుక్రవారం పుణేలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రాలజీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'చంద్రయాన్-4లో చంద్రుడిపై దిగిన తర్వాత అక్కడి ఉపరితలం నుంచి శాంపిల్ తీసుకొని వెనక్కు వచ్చే అవకాశం ఉంది. వచ్చే 5-7 ఏండ్లలో ఈ ప్రతిష్టాత్మక మిషన్‌ను చేపడతాం' అని ఆయన అన్నారు.

## అంచనాలకు అనుగుణంగా
# రైల్వే ఆదాయం




ఎన్టీఆర్ జిల్లా: అత్యంత సురక్షితంగా, నిర్దిష్ట సమయంలో సరుకు రవాణా చేయడంలో రైల్వే ఎంతగానో ఉపయోగపడుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.రవికుమార్ రెడ్డి తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్లో ఉన్న పోర్ట్ అధికారులతో వ్యాపార అభివృద్ధిపై ఆయన విజయవాడలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విజయవాడ డివిజన్ లో డింగ్ ట్రెండ్లు లక్ష్యాలు సరుకుల వారీగా లోడింగ్ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఏడాది మిగిలి ఉన్న ఆర్థిక సంవత్సరంతో పాటు, రాబోయే ఆర్థిక సంవత్సరంలో సరుకుల వారీగా లోడింగ్ అంచనాలను డివిజన్ మీదుగా సరుకు రవాణా చేసే అన్ని వాడరేవుల అధికారులు అంచనాల రూపొందించుకోవాలన్నారు. బ్రాంచ్ అధికారులు డివిజన్ పై రోడ్డు డిస్పాచ్ దూరాన్ని విశ్లేషించి, గరిష్ట సామర్థ్యాన్ని పంపించేందుకు, రైలు రవాణా ద్వారా అందించే ప్రయోజనాలు, రాయితీలను వివరించడం ద్వారా సరుకు రవాణా వినియోగదారులతో చర్చలు జరపాలని సూచించారు.

# ఓట్ల పంచాయితీకి ఫుల్ స్టాప్ ఎప్పుడు..?



విజయవాడ, నవంబర్ 19 :ఓట్ల పంచాయతీ నడుస్తోంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు నకిలీఓట్లపై ఎన్నికల కమిషన్‌కు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నాయి. సుమారు ఆరు నెలలుగా రెండు పార్టీలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాకు పరస్పర ఫిర్యాదులు చేస్తున్నారు. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ రెండు పార్టీలు ఎవరికి వారు ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాదు రెండు నెలల క్రితమే ఇరు పార్టీల నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదులు చేసాయి. అయితే రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చర్యలు తీసుకుంటున్నారు. బోగస్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్‌తో వందలాది ఓట్లు ఉండటం, మనుషులు లేకున్నా ఓటర్ ఐడీలు ఇస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు కొన్ని ఆధారాలను సీఈవోకు సమర్పించారు. మరోవైపు ఉరవకొండ, పర్చూరు నియోజకవర్గాల్లో ఓట్ల నమోదు, తొలగింపులో అక్రమాలు జరిగాయంటూ పలువురు అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. అక్టోబర్ 21 వ తేదీ వరకూ డోర్ టు డోర్ వెరిఫై చేసిన తర్వాత ఇటీవల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేసారు సీఈవో ముకేష్ కుమార్ మీనా.గత నెల 27న విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాపై తాజాగా మళ్లీ తీవ్ర వివాదం మొదలైంది. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌లో అవకతవకలు జరిగాయంటూ ప్రధాన పార్టీలు ఆరోపిస్తున్నాయి. టీడీపీతో పాటు వైసీపీ కూడా పోటాపోటీగా ఫిర్యాదులు చేస్తోంది. ఒకే ఇంటి నంబర్‌తో వందలాది ఓట్లు ఉన్నట్లు, స్థానికంగా ఉండే కొంత మందిని ఓటర్ జాబితా నుంచి తొలగించారని, ఒకే వ్యక్తికి వేర్వేరు చోట్ల ఓట్లు ఉండటం వంటి ఆరోపణలు వస్తున్నాయి. అయితే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు డిసెంబర్ 9 వ తేదీ వరకూ గడువు ఉంది. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా ప్రత్యేకంగా పరిశీలకులను నియమించింది ఎన్నికల కమిషన్. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను అక్టోబర్ 27 వ తేదీన విడుదల చేసిన ఎన్నికల సంఘం. (మిగతా 7లో..)

## పారదర్శకత, జవాబు దారీ పాలనకై...
# ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భావం


- కక్షా రాజకీయాలు అంతం
- సంక్షేమం, అభివృద్ధి తో ఆధునిక ప్రజాస్వామ్యం
- అందిరికీ ఉచిత విద్య, వైద్యం
- " మేడ్ ఇన్ ఆంధ్ర" పేర కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం
- ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటు.
- ప్రజాపాలనతో డాక్టర్ కటికలశివ భాగ్యరావు



ప్రజాపాలన బ్యూరో , నవంబర్ 19 , హైదరాబాద్ :రాజకీయరంగంలో విప్లవాత్మకమైన శుద్ధ వాతావరణం తీసుకురావాలనే సంకల్పంతో ఆవిర్భావిస్తున్న తెలుగు ప్రజా పార్టీ రాజకీయాల్లో పారదర్శకత, పాలనలో జవాబు దారీ కోసం పనిచేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపకులు, నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్‌ఎస్ విఆర్‌ఎస్ అన్నారు. శుక్రవారం ప్రజాపాలన తో మాట్లాడుతూ రాష్ట్రంలో నీయంత పాలన కొనసాగుతోందని,ఒకరిపై మరొకరు కక్ష్య పెంచుకుని రాజ్యాంగ వ్యవస్థ లను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కక్షా రాజకీయాలు అంతం , సంక్షేమం, అభివృద్ధి తో ఆధునిక ప్రజాస్వామ్యం నిర్మాణం కోసం తెలుగు ప్రజాపార్టి పనిచేస్తుందని పేర్కొన్నారు. పేదలు,మధ్య తరగతి ప్రజలు తమ సంపాదనలో మూడవ వంతు ఆరోగ్యం , ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నారని వీరిని ఆదుకోవడం కోసంఅందిరికీ ఉచిత విద్య, వైద్యం. అందించడం. జరుగుతుందని తెలిపారు. చిన్న చిన్న వ్యాధులకు ప్రాథమిక వైద్యశాల, శస్త్రచికిత్సలకు జిల్లా ప్రధాన వైద్యశాలలను దాటి వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని సదుపాయాలను పెంచడం. ప్రతి జిల్లా కేంద్రంలోను నిమ్స్ వంటి వైద్యశాలలను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తాం అని అన్నారు. అదేవిధంగా యువత కు నైపుణ్యం శిక్షణ ఇచ్చి " మేడ్ ఇన్ ఆంధ్ర" పేరా కుటీర పరిశ్రమల ప్రోత్సాహించడం వలన నిరుద్యోగం తగ్గి ప్రతి కుటుంబం లో ఆర్థిక స్వేచ్ఛ ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ పార్టీలను పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఉండేలా సంస్కరించడం. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం. అన్ని జిల్లాల్లో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ముఖ్యం లక్ష్యం గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి చిన్న పనికీ రాష్ట్ర రాజధానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే పని నెరవేరే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సేవ చేసే వారికి రాజకీయాల్లో మద్దతు ఇవ్వటం. బూతులు లేని రాజకీయ వ్యవస్థకే మద్దతు ఇవ్వటం, సేవ చేసే రాజకీయ నాయకులకే సెక్యూరిటీ అవసరం లేదని నిరూపించడం. రాజకీయ నాయకులకి ఇచ్చే జీతం మిగిలిన రాయితీలు తగ్గించడం వంటి సంస్కరణలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఆదర్శనీయం ఆయన జీవితం...

(వివరాలు 6లో..)



# ఆల్ తెలుగుప్రజాపార్టీ మ్యానిఫెస్టో..

**అవినీతి రహిత రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆల్ తెలుగుప్రజాపార్టీ ఆవిర్భవించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అసమానతలు రూపుమాపి స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు, ప్రభుత్వాలు నడిచేలా కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐఆర్ఎస్ విఆర్ఎస్ పేర్కొన్నారు . ఈ నేపథ్యంలో పార్టీ విధి విధానాలను విడుదల చేశారు అందులో ముఖ్యంగా:**


## 1.వ్యవసాయం:

Green Revolution




ప్రతి కుటుంబానికి పనిని కల్పించటానికి వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి భూమిని పండించటానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితముగా ఇవ్వబడును. ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించబడును.
భూమి లేని ప్రతి ఒక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వబడును.
ఎగుమతులకు సంభంధించిన హెల్ప్ డెస్క్ ను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయబడును
100% కోఆపరేటివ్ పద్ధతిలో వ్యవసాయదారులకు సపోర్ట్.
కౌలుదారులైన యజమానులైన ఎకరానికి పంట పండించడానికి అయ్యే ఖర్చు మరియు ఉచితంగా విత్తనాలు.
వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్స్ మొదలైనవి సబ్సిడీ రూపంలో పంపిణీ ఎకరానికి మూడు Bags యూరియా ఒక 20 ..20
ఖాళీగా ఉన్న ప్రభుత్వ మరియు దేవాదాయ ఇతర భూములను కోఆపరేటివ్ పద్దతిలో వ్యవసాయం జరిపించబడును.
చిన్న, సన్నకారు రైతులకు కమ్యూనిటీ అగ్రికల్చర్ పద్ధతి ద్వారా ఇష్టం ఉన్న వారితో వ్యవసాయం చేయించబడును .వ్యవసాయదారులందరికి కౌలు దారులందరికి విత్తనాలు ఫ్రీ గా ఇవ్వడం. కోఆపరేటివ్ పద్ధతిలో ప్రభుత్వ భూములను సాగు చేయడం.
ప్రతి కుటుంబానికి రెండు నించి మూడు పశువులు కాని, మేకలు కానీ, గొర్రెలు కానీ ఇవ్వటం.
వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెంచడానికి అన్ని జిల్లాల్లో బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సెస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు.
వ్యవసాయాన్ని 63% నుండి 100% కు తీసుకురావడం.
కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్ ఏర్పాటు.
అప్పుల పాలైన ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రతి కుటుంబం 8 గంటలు పనిచేయాలి

## 2.మేడ్ ఇన్ ఆంధ్ర: కుటీర పరిశ్రమలు:



మన రాష్ట్రములో మొదలు పెట్టే స్టార్టప్ కంపెనీలకు ఆ యొక్క ప్రొడక్ట్ ని బట్టి గవర్మెంట్ గ్రాంట్స్ లో ఒక లక్ష నుంచి 5 లక్షలు ఇవ్వబడును. నిరుద్యోగం రూపుమాపడానికి క్రొత్త క్రొత్త ప్రొడక్ట్స్ ఇవ్వడానికి ఈ గ్రాంట్స్ ఇవ్వటం జరుగుతుంది.
గవర్నమెంట్ కాంట్రాక్ట్స్ ని ఇంజనీర్ కి ప్రైవేట్స్ బేసిస్ మీద ఇవ్వబడును.
విలేజ్ ఇండస్ట్రీస్ అండ్ సర్వీసెస్ : ప్రభుత్వ పథకాలన్నింటినీ ఒక గొడుగు క్రిందకు తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి అందించే విధానము మరియు మేడ్ ఇన్ ఆంధ్ర ప్రొడక్ట్స్ ని అన్ని రంగాలలో తయారు చేయడానికి మద్దతు.
సింగిల్ క్యాబ్ ఓనర్స్ కి గవర్నమెంట్ టెండర్స్ లో కార్ల లీజు కొరకు పార్టిసిపేట్ చేసే విధంగా ఏర్పాటు చేయబడును.
పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం లో స్మాల్ అండ్ మీడియం స్కేల్ ఇండస్ట్రీస్ కి సపోర్ట్.
మంగలి, కమ్మరి, కుమ్మరి, కంసాలి, మత్స్యకారులు, వడ్రెర, కల్లుగీత దారులు, పాల ఉత్పత్తి దారులు మొదలగువారు కులవృత్తులు చేసుకొనే వారి యొక్క అభివృద్ధికి 10 లక్షల రూపాయలు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వటం.
నిరుద్యోగంను రూపుమాపుటకు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించటానికి రాష్ట్రములో తయారు అయ్యే సబ్బులు, పౌడర్లు, షాంపూలు, ఉప్పు మరియు అన్ని ప్రొడక్ట్స్ కి గవర్నమెంట్ ప్రొక్యూర్మెంట్ చేసే స్థానంలో మొదట రాష్ట్రములో తయారు అయ్యే ఉత్పత్తులను కొనబడును.
ఇండస్ట్రియల్ సెక్టార్: ఉత్పత్తి నిర్మాణం, ప్రాసెసింగ్ ప్రొడక్ట్స్ etc.,
మేడ్ ఇన్ ఆంధ్రా ఉత్పత్తులను విదేశాలకు ఎక్స్ పోర్ట్ చేసే ప్రణాళిక

## 3.ఫైనాన్స్ : పెట్టుబడి - పావలా వడ్డీకే రుణ సదుపాయం:



1000 రూపాయలనుండి 10 లక్షల వరకు కోఆపరేటివ్ పద్ధతిలో అవసరమైనప్పుడు లోన్ అకౌంట్, డిపాజిట్ లేకుండా, ఆధార్ కార్డు తీసుకుని లోన్లు ఇవ్వటం.
ప్రతి కుటుంబానికి ఒక లోన్ ఎకౌంటు ఓపెన్ చేయటం.
కో-ఆపరేటివ్ ద్వారా ప్రతి కుటుంబానికి లక్షల్లో రుణాలు ప్రతి కుటుంబాన్ని ఏ.పి కోఆపరేటివ్ బ్యాంకు తో అనుసంధానం చేయడం.
కులవృత్తుల కొరకు లోన్ తీసుకోవచ్చు ప్రతి ఇల్లు ఒక కుటీర పరిశ్రమ కావాలి వారి ఉత్పత్తులను బై బ్యాక్ చేసుకునే విధానం.
**సంక్షేమం**

## 4. ఎడ్యుకేషన్: నిర్బంధ ఉచిత విద్య కేజీ టూ పీజీ:




అందరికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం.
కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య కాస్ట్ తో సంబంధం లేకుండా ఫుడ్డు షెల్టర్ ఫీజు ఫ్రీగా ఇవ్వటం
రాజ్యాంగము, పార్లమెంట్ మరియు అనగా పార్లమెంట్ , ఎగ్జిక్యూషన్, జ్యూరిస్డిక్షన్, మీడియా మీద పాఠ్యంశాలు చేర్చుట.
నూతన విద్యా విధానం
ప్రావీణ్యం కలిగిన సబ్జెక్టులో అప్పర్ క్లాస్ కి ప్రమోట్ చేసి వారికి ప్రత్యేక సర్టిఫికెట్లు ఇచ్చే విధానం.
ఎక్కువగా చదువు కోని సైంటిస్టులను కూడా ప్రోత్సహించడానికి ఆరవ తరగతి నుండి సైన్స్ ల్యాబ్స్ ఇన్వెన్షన్స్ ని ప్రమోట్ చేయడానికి పది లక్షల వరకు ఫైనాన్షియల్ సపోర్ట్.
విదేశాల్లో ఉద్యోగ అవకాశాలకు సహకరించడం.
విదేశీ విద్యను ఆశించే వారి కొరకు ప్రత్యేకమైన సెల్ ను ఏర్పాటు చేసి, వారికి కావలసిన టెక్నికల్ మరియు ఫీల్డ్ ట్రైనింగ్ ఇవ్వడం.

## 5.ఆరోగ్యం:



జిల్లా కొక మెడికల్ కాలేజీ మరియు పి. జి సెంటర్ ఏర్పాటు చేయుట
ప్రతి జిల్లాల్లో విద్య, ఆరోగ్యం కొరకు దారి మేటీస్ ఏర్పాటు చేయడం
రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నుంచి క్లాస్ ఫోర్ ఉద్యోగి వరకు అనగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్యశాల లోనే వైద్యము పొందే విధముగా మరియు మందులు పరీక్షలు వైద్యశాల పరికరాలు కు నిధుల కొరత లేకుండా చేసి వైద్య సేవలు అందించుట.

## 6.అన్ ఎంప్లాయిమెంట్ హటావో:




ప్రతి యువకునికి విద్యానంతరము ఉద్యోగం వచ్చేవరకు. ఫుడ్ ,షెల్టర్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఉచితంగా ఇవ్వబడును.
స్మాల్ అండ్ మీడియం స్కేల్ వ్యాపారాలకు తోడ్పాటు.
అన్ ఎంప్లాయిమెంట్ హటావో యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రతి జిల్లాలో 100 ఎకరాల నందు నిరుద్యోగ హటావో భవనాలను నిర్మించి ప్రతి ఒక్క నిరుద్యోగ యువకుడికి స్కిల్ డెవలప్మెంట్ పెంచడం.
చదువు రాని నిరుద్యోగుల నుండి పీహెచ్డీ చేసిన నిరుద్యోగుల వరకు ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి కావలసిన విధంగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా తయారుఅగుటకు వారు కోరుకున్న విధముగా శిక్షణ ఇచ్చి తదనుగుణంగా ఆయా విభాగాలలో వారు చేరే విధముగా చేయుట మరియు వారికి ఐదు నుండి పది లక్షల వరకు ఖర్చుపెట్టి అన్ని వసతులు కల్పించుట.

## 7.పూరి గుడిసెలు లేని రాష్ట్రము:



5 సం.లో పూరి పూరి గుడిసెలు లేకుండా పక్క గృహాలు కట్టించి ఇవ్వబడును. ఇంటి స్థలము హక్కును కుటుంబం పేరు మీద ఇవ్వబడును.
గృహాలన్నీ 40 అడుగుల రోడ్ లేఔట్స్ లో ఇవ్వబడును.

## 8.మండల్ కమీషన్ను అమలువరచడం:

మండల్ కమీషన్ను భారతదేశంలో 1979లో అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా పార్టీ ప్రభుత్వం హయాంలో - సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించమన్న ఆదేశంతో ఏర్పాటుచేయబడింది. దానికి సారథ్యం వహించింది సీనియర్ మోస్ట్ పార్లమెంట్ సభ్యుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్. దీన్నే - Socially and Educationally Backward Classes Commission (SEBC) అని కూడా వ్యవహరిస్తారు.




## 9.జనగణన కులాల వారీ జరిపించడానికి కట్టుబడి ఉంది:


భారత దేశంలో జనగణన ప్రతి పదేళ్లకు ఒకసారి జరుగుతుందన్న విషయం మనందరికీ విదితమే! పదేళ్ళకోసారి వేల కోట్లు ఖర్చు పెట్టి చేసే జనగణనలో కుల గణన కూడా జరగాలనే డిమాండ్ దాదాపు రెండు దశాబ్దాలుగా వినబడుతోంది.
జన గణన ద్వారా కులగణన కూడా జరగాలని ATPP ప్రతిపాదిస్తుంది.

## 10.సచార్ కమిటీ రికమెండేషన్స్ ఆచరించడం:




సచ్చార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను, భారత ప్రజా జీవితంలో వారి ప్రాతినిధ్యాన్ని ప్రముఖంగా చూపించింది.
పదేళ్లుగా పెండింగ్లో ఉన్న సచార్ కమిటీ ప్రస్తుత పరిస్థితులను బట్టి అధ్యయనం చేసి తదనుగుణంగా సిఫారసులన్నిటిని అమలు పరుస్తుంది.
రాష్ట్రంలో ఉన్నటువంటి వక్ఫ్ బోర్డ్ ఆస్తులను మన ప్రభుత్వము పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొని దారిద్య రేఖకు దిగువన ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి నాలుగు ఎకరాల చొప్పున కేటాయిస్తూ మైనార్టీల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుట.
ఏపీలో ఉర్దూ యూనివర్సిటీ డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం గారి పేరు మీద ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉర్దూ విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా టీచర్లను నియమించుట.
మదర్సాలలో కూడా ఇంగ్లీష్ బోధనను ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాము మన ప్రభుత్వము సచార కమిటీ సిఫార్సులను కచ్చితంగా అమలు చేస్తుంది.

## 11. ఐదు లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి ఎమ్మెల్యేగా, ఎంపిగా ఉండాలని:



ప్రతి ఒక్క వ్యక్తి అభివృద్ధి చెందాలి, ప్రతి ఒక్క వ్యక్తికి న్యాయం జరగాలి. తమ సమస్యలను పార్లమెంట్ లో చర్చించటానికి అవకాశం ఉండాలి. ప్రస్తుతం సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఈ పోరాటాలకు స్వస్తి పలికి సమస్యలకు సమాధానం చెప్పాలంటే 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుంచి ఎమ్మెల్యే గా గాని, ఎంపి గా గాని అసెంబ్లీ లో ఉండాలి. అసెంబ్లీ లో ఉండటం వలన ఆ కుల సమస్యలను ప్రస్తావించి, సమస్యల పరిష్కారానికి పనిచేయగలరు అందుకే ఐదు లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి ఎం.ఎల్. ఏ గా, ఎం. ఎల్.సి గా ఉండాలని ATPP ప్రతిపాదిస్తుంది.

## 12. ఎస్సీల మతస్వేచ్ఛకు మద్దతు:

భారత రాజ్యాంగం - మూడవ భాగం - ఆర్టికల్ 12 నుండి 35 వరకు - తన పౌరులందరికీ వ్యక్తిగతంగానూ, సమిష్టి గాను అనుభవించేందుకు కొన్ని ప్రాథమిక స్వేచ్ఛలు ప్రాథమిక హక్కుగా కల్పించింది. “తన అంతరాత్మకు నచ్చిన మతాన్ని స్వీకరించి, ఆచరిస్తూ, అట్టి మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు” ను - ప్రాథమిక హక్కుగా భారతీయ ప్రతి పౌరునికి రాజ్యాంగం ప్రసాదిస్తుంది. (ఆర్టికల్-25)

ఇప్పుడు... ఈ కీలకమైన సమస్యపై ఎస్.సిలకు మత స్వేచ్ఛను కల్పించే విషయంలో ఉన్న న్యాయపరమైన, సాంకేతికపరమైన అడ్డంకులను తొలగించి, దళితులకు స్వచ్ఛమైన మత స్వేచ్ఛను కల్పించుటకు హామీ ఇస్తుంది.

## 13. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు - మీరెంతో మీకంత :

రాష్ట్ర జనాభాలో మొదట కుల గణన చేపట్టి తద్వారా ఏ ఏ కులస్తులు ఎంతమంది ఉన్నారు. వారికి అంత శాతం జనాభా దామాషాలో, సభలలో రిప్రజెంటేషన్లు కూడా కేటాయింపు.

ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి కుల జన గణ చేపట్టుట.

ఈ దేశం లో రిజర్వేషన్స్ వలన అనేక దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి అనేది యదార్థం. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కాపులను బిసిలో కలుపమని, కలపటానికి వీలు లేదని, SCలను A,B,C,Dలు చేయమని ఒక వర్గం , చేయొద్దని ఒక వర్గం.కొన్ని కులాలు SCలో కలుపమని, కొన్ని కులాలు STలో కలుపమని పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. దీని ప్రాతిపదికన మైనారిటీకులాలు రాష్ట్రాన్ని పరిపాలిస్తూ మెజారిటీ కులాలు విభజించి పాలిస్తూ అత్యధిక లాభాలను పొందుతున్నారు.

ఇతర రాష్ట్రాలలో రిజర్వేషన్స్ :

తమిళనాడు లో BC-26.5%, BCM-3.5% MBC- 9.5%, DNC- 10.5%, SC-18%, ST-11%, మొత్తము 69% , జనరల్-31%

బీహార్ SC-15%, ST -1%, OBC%-27%, జనరల్ - 57%

అరుణాచలప్రదేశ్ ST-80%, జనరల్ - 20%

అస్సాం : SC-7%, ST -17%, OBC%-27%, జనరల్ - 65 %

ఛత్తీస్‌గఢ్ : SC-13%, ST -32%, OBC%-27%, జనరల్ - 28 %

హర్యానా : SC-27%, OBC%-23% , జనరల్ - 50 %

హిమాచల ప్రదేశ్ : SC-27%, ST -4%, OBC%-20%, జనరల్- 49%

రిజర్వేషన్స్ వల్ల రాష్ట్రము నాశనము అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులైన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత(మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అనే ప్రతిపాదనను అమలుచేయాలని కోరుతుంది.

రిజర్వేషన్ల వల్ల తమకు అన్యాయం జరుగుతుందని OCలు ఇప్పటికి రిజర్వేషన్లు వద్దని కోరుతున్నందున దాన్ని సమర్ధిస్తూ, జనాభా ప్రాదిపదికన ప్రాతినిధ్యాన్ని కల్పించదానికి ATPP కోరుతుంది

జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ సాధ్యమా అని ప్రశ్నించుకుంటే, సాధ్యమే అని సమాధానము వస్తుంది. ఎందువలన అంటే కొన్ని రాష్ట్రాల్లో పైన తెలిపిన విధంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ అమలుఅవుతున్నాయి. అదే విధంగా EWS అమలు కాని పరిస్థితుల్లో కూడా అమలు పరుస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ ఇవ్వటం సాధ్యమే దీనికి మద్దతు పలుకుతుంది.

ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ కల్పించడానికి మద్దతు పలుకుతుంది. అందువల్ల ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ OC/FCలు 50%, BC లు 27%, SC లు 15.5%, ST లు 7.5% ఈ రిజర్వేషన్స్ స్థానం లో జనాభా ప్రాతిపదిక మీద NSSO లెక్కల ప్రకారం ఉన్న జనాభా ప్రాతిపదికన BC లకు 41%, SC లకు 20%, STలకు 9%, OC లలో ఉన్న కాపులకు 15% మిగిలిన OC లకు 15% రిజర్వేషన్స్ ఇవ్వటానికి బలంగా సమ్మతిస్తుంది.

## 16. కార్మిక్ బచావో:

భవన నిర్మాణ కార్మికులు మండలానికి 3500 మంది చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మందికి ప్రమాద బీమా.

గర్భిణీ స్త్రీ కి ఒక లక్ష రూపాయలు, వివాహ కానుకగా 2 లక్షలు.



60 సంవత్సరాలు పైబడిన వారికి కార్మిక శాఖ ఆధ్వర్యంలో, కార్మిక పెన్షన్ ఎవరైనా కార్మికుడు మరణిస్తే వారికి 48 గంటల్లో ఐదు లక్షల రూపాయలు ఇచ్చేలా 33 విభాగాల కార్మికులను ఏకీకృతం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి.

## 17. హోం శాఖ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ:



రాజకీయ ప్రవేశం లేకుండా పోలీస్ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి సంస్థగా రాణించబడుతుంది.

పోలీస్ డిపార్ట్మెంట్ నందలి బదిలీలు, ప్రమోషన్లు స్వతంత్ర ప్రతిపత్తి గల కమిటీలో నిర్వహించబడును.

ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తెచ్చి ప్రజలను భయభ్రాంతులనుండి దూరం చేసి స్వతంత్ర పౌరులుగా జీవించడానికి అవకాశం కల్పించబడుతుంది

సోషల్ జస్టిస్ : గ్రామీణ ప్రాంతాలలో విభేదాల కారణంగా ఏర్పడే గొడవలతో పోలీసు కేసులకు వెళ్లకుండా గ్రామములోని పంచాయితీ కార్యాలయము నందు వకాల్తా తీసుకొని వారి తరుపున న్యాయ పరంగా కేసులను పరిష్కరింప చేయుట. సదరు ముద్దాయిలను పోలీసు వ్యవస్థనుండి భయభ్రాంతులకు గురికాకుండా చేయుట.పోలీస్, రెవిన్యూ వ్యవస్థని పటిష్ట పరచడం.

## 18. సమాచార శాఖ: ఫ్రీడమ్ అఫ్ ప్రెస్ :: ఫోర్త్ ఎస్టేట్ ను బలోపేతం చేయుట :



ప్రభుత్వ పరంగా అన్ని దినపత్రికలను ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియాల కు ప్రకటనలను సమానముగా ఇచ్చుట. దుబారాలను అరికట్టుట. ఎవరు ఎంత జనాభా అంతే ప్రాతిపదికగా యాడ్స్ కేటాయింపు.

ఎక్రిడేషన్ కార్డ్స్, సోషల్ మీడియా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పూర్తి కాలం పనిచేసేవారికి ఎక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వబడును. ఇండ్ల స్థలాలు ఇవ్వబడును.

ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలను సోషల్ మీడియా, ప్రింట్ %ఽ% ఎలక్ట్రానిక్ మీడియా ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వబడును.

అన్ని సోషల్ మీడియా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను ఎంపానల్ చేయబడును. మీడియా అక్రిడేషన్ కార్డ్స్ తో అల్ మీడియా (ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ సోషల్ మీడియా ) గవర్నమెంట్ బడ్జెట్ అలోకేషన్ టూ. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలన్నీ ఏ.పి లో ఉన్న చిన్నా, పెద్ద మీడియా అందికీ కూడా తప్పనిసరిగా ఇవ్వటం జరుగుతుంది. రిపోర్టర్స్ అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వటం. %ాజ, ాా, దీజ%, మైనారిటీ , అభ్యుదయ వాదులు ఏర్పాటు చేసే సోషల్ మీడియా అదే విదంగా ప్రింట్ మీడియా వారికి గవర్నమెంట్ యాడ్స్ ఇవ్వబడును.

స్వేచ్ఛగా పెన్ను చేపట్టే ప్రతి ఒక్క రిపోర్ట్ కు అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వబడును. ఇళ్ల స్థలాలు ఇవ్వబడును.

## 19. మద్యపానము నిషేధం

అంచెలంచెలుగా సంపూర్ణ మద్యపానం నిషేధించి కౌన్సిలింగ్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేయుట నీరా



ఇండస్ట్రియల్ లను అభివృద్ధి చేసి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యము తగిన చర్యలు తీసుకొనుట.

జిల్లా కొక నీరా ఇండస్ట్రీ: కో-ఆపరేటివ్ సంస్థల ద్వారా నీరా ఇండస్ట్రీస్ పెట్టడం ఆర్థిక పరమైన సపోర్ట్, ఉద్యోగాలు క్రియేట్ చేయడం. పావలా వడ్డీకే 10 లక్షల రూపాయలు ఇవ్వటం.

## 20. NGO లకు ఆదరణ:


1. అంబేద్కర్, పూలే, వివేకానంద యువజన సంఘాలకు ఆదరణ కల్పించుట. రాష్ట్రములోని అన్ని ఎన్జీవోలకు వారు చేసే సేవలను బట్టి లక్ష రూపాయల గ్రాంటును అందించి సేవా తత్పరతను పెంచి వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా ప్రోత్సహించుట.
2. ALL NGO S (అంబేద్కర్, వివేకానంద, పూలే , అంబెద్కర్,Etc., ) కి ఒక లక్ష నుంచి గ్రాంట్ విడుదల.

## 21. రెవిన్యూ:




వాలంటీర్ల వ్యవస్థని అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ ని గ్రామ సచివాలయము కు అనుసంధానం చేసి వారికి ఇచ్చిన 50 కుటుంబాలు లేక అంతకంటే ఎక్కువ కుటుంబాలకు స్టేట్ మరియు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే ప్రతి సబ్సిడీ పథకని వారికి అందుబాటులో తేవాలి.

## 22. మహిళ శిశు సంక్షేమ శాఖ:



చైల్డ్ కేర్ సెంటర్స్ ను స్థాపించి అసంఘటిత కార్మికుల రైతు కూలీలు భవన నిర్మాణ కూలీలు ఇతరులు మరియు స్త్రీ కార్మికుల పిల్లలను చైల్డ్ కేర్ సెంటర్స్ నందు చేర్చించి అన్ని సౌకర్యాలను కల్పించుట. స్త్రీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించుట.

ఒక శిశువు మేధస్సు పెరగటానికి మూడు సం..రాలు తల్లితో ఉండటం అవసరం కాబట్టి ఆరు నెలల కాలంపాటు జీతం, రెండున్నర సం.రాలు సాలరీ లేకుండా లీవ్. పేటర్నటీ లీవ్ కూడా ఒక నెల ఇవ్వబడును.

ప్రతి మండల హెడ్క్వార్టర్స్ లో రోజువారీ వేతనం పై పనిచేసే గర్భిణీ మహిళా కార్మికులకు ప్రసూతి వరకు వైద్యం,న్యూట్రిషియన్ ఫుడ్, షెల్టర్ ఏర్పాటు చేయబడును.పుట్టిన ప్రతి బిడ్డకు 18 సం.రాల కాలపరిమితి తో ఒక లక్ష బాండ్. సంరక్షణ కోసం 18 సం.రాల వరకు వడ్డీ ఇవ్వబడును.

## 23. లీగల్ సర్వీసెస్:



ఒక్కొక్క గ్రామ పంచాయతీకి జూనియర్ అడ్వొకేట్స్ ను నామినేటే చేయబడును. వారికి స్టైఫండ్ కూడా ఇవ్వబడును. గ్రామ పంచాయతీ కోర్ట్స్ ఏర్పాటు చేయబడును. జూనియర్ అద్వొకెట్స్ ద్వారా ఫ్రీ లీగల్ సర్వీసెస్ ఇవ్వబడును. పోలీస్ స్టేషన్ కు వెళ్లే అవసరము లేకుండా న్యాయ సలహాలు ఇవ్వబడును.

ప్రతి జైలులో సైకియాట్రిస్ట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయబడును.

జైల్స్ : 5000 రూపాయలను పెనాల్టీలను కట్ట లేక జైలులో ఉన్న ఖైదీలందరిని పరిశీలిస్తుంది.

స్టైఫండ్ టూ అల్ లీగల్ గ్రాడ్యుయేట్స్ అండ్ ప్రాక్టీసింగ్ లీగల్ అడ్వొకేట్

గ్రామ పంచాయతీ కోర్ట్స్: ఫ్రీ లీగల్ ఎయిడ్ నుంచి పూర్ పీపుల్ వరకు

రేప్, మర్డర్, కరప్షన్ అభియోగాలు ఉన్న కేసులకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన రెగ్యులర్ బేసిస్ లో పనిచేయటం.

## 24. సమతా కులము :

కులరహిత సమాజంకై కృషి: సమతాకులనిర్మాణం నామకరణం

భారతదేశం సుసంపన్నం కావాలంటే అది కులరహిత సమాజంగా మారినప్పుడు మాత్రమేనని బాబాసాహెబ్ కలలుగన్నారు

కులాంతర,వర్ణాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారి సంతానానికి సమతా కులం గా అంగీకరింప చేసి కులాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ చేరుటకు అంగీకారం తెలిపిన సదరు వ్యక్తులకు రక్షణ కల్పించి ఆర్థిక, వ్యాపార, ఉద్యోగ, విద్య అవకాశాలలో ప్రాధాన్యత ఇచ్చుట.

చాలా మంది అభ్యుదయ వాదులు కులాంతర వివాహాలు చేసుకుంటున్నప్పటికీ, ఆయా ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో, విద్య లేదా ఉద్యోగం పొందే సందర్భాల్లో కులం, మతం రాయటం తప్పని సరి అయినందున తండ్రి కులాన్నే ఆయా దరఖాస్తులో నింపుతూటీ అటు కులాన్ని, ఇటు పితృస్వామిక వ్యవస్థను బహు భద్రంగా చిరకాలంగా కాపాడుకొంటూ వస్తుంది మన సమాజం!

ఈ దేశ అత్యున్నత న్యాయస్థానము రెండు కులాల స్త్రీ, పురుషుల మధ్య వివాహం జరిగినప్పుడు వారికీ పుట్టే పిల్లలకు తండ్రి కులం వస్తుందని తీర్పు ఇచ్చారు. పిల్లల పుట్టుటకు తల్లి, తండ్రి ఇద్దరి భాగస్వామ్యం అయినపుడు తండ్రి కులాన్ని ప్రాదిపదికన తీసుకుంటారు కానీ తల్లి కులాన్ని ప్రామాణికంగా పరిగణించరు. దీని వల్ల తల్లి కులాన్ని అవమానించి నట్లే అవుతుంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు రకరకాల మొక్కలను హైబ్రిడ్ విధానం లో క్రొత్త మొక్కని సృష్టించినప్పుడు ఆ మొక్కలకు సరి క్రొత్త పేర్లు పెడుతున్నారు. అదేవిధంగా జంతువులను కూడా హైబ్రిడ్ క్రాసింగ్ చేసినప్పుడు వాటికీ సరిక్రొత్త నామకరణం చేస్తున్నారు. ఆయా శాస్త్రవేత్తలకు అవార్డులు, రివార్డులు ప్రకటిస్తున్నారు.మాట్లాడలేని మొక్కలకు, జంతువులకు క్రొత్త క్రొత్త పేర్లు నామకరణం చేసినపుడు అలోచించి మాట్లాడే మనుషులకు క్రొత్త పేర్లు నామకరణం చెయ్యాలని ప్రతిపాదిస్తుంది. ప్రతిపాదన ప్రకారం రెండు కులాల మధ్య వివాహం జరిగి వారికీ పుట్టే సంతానానికి సమతా కులముగా నామ కారణం చేసి రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదిస్తుంది.

## 25. ప్రత్యేక నియోజకవర్గాలు :


ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు కృషి:

గత 74 సంవత్సరంలలో రిజర్వేషన్ల వలన ఎన్నికైన అభ్యర్థులు ఆయా వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు మాటలు రాని వారిగా వీక్షించుచు ఆయా వర్గాల వారికి న్యాయం చేయుటలో విఫలమైనారు. బుద్ధిష్టులు, క్రిస్టియన్లు, ముస్లింలు పార్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించుట.

నేటికీ కేంద్ర, రాష్ట్రాల్లోని చట్ట సభల లో రాజకీయ రిజర్వేషన్స్ వలన SC,ST వర్గాల వారు చట్ట సభలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారు %మీాా%లు, %ఫీ%లుగా ఎన్నుకొన్నప్పటికీ ఆయా వర్గాల వారి సమస్యల గురుంచి చట్ట సభలలో కారణాలు ఏమైనప్పటికీ మాట్లాడలేకపోయారు.

ఈ లోపభూయిష్ట విధానాలను సవరించిటీ టీచర్/ విద్యార్థి / %మీాజ% ఎన్నికలు జరిపినట్లుగానే %ాజ,ాా%, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఎలక్షన్స్ ఏర్పాటు చెయ్యాలని ప్రతిపాదిస్తున్నాం.

## 26. ఫిలిం ఇండస్ట్రీ :




సార్, భరత్ అను నేను, జై భీమ్ లాంటి సినిమా లకు టాక్స్ కన్సెషన్ ఇవ్వబడును.

రాష్ట్రములో ఫిల్మ్స్ ప్రొడక్షన్ కనుక చేయగలిగితే టికెట్స్ పెంపుదలలో అవకాశం ఇస్తూ జీఎస్టీ ని కూడా తగ్గించబడును.

చిన్న చిత్రాలకు థియేటర్లు, లీజు విధానంలో మార్పులు తీసుకురావడం, టిక్కెట్ పర్సంటేజ్ విధానాన్ని ప్రవేశపెట్టడం.
చిల్డ్రన్ ఫిలిమ్స్ ని నిర్మించే దర్శకనిర్మాతలకు చిత్రాలకు రాయితీలు, సందేశాత్మక చిత్రాలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు.
యాక్టింగ్ లాంటి ఇనిస్ట్యూట్ లను అతి తక్కువ ఫీజుతో ఏర్పాటు.
దేశ విదేశాల్లో అవార్డు వేడుకల్లో విజయం సాధించేందుకు ఉత్తమ చిత్రాలను చిన్న చిత్రాలను ప్రభుత్వమే స్పాన్సర్ చేసి పార్టిసిపేట్ అయ్యేలా చేయడం. స్టూడియోల నిర్మాణం.

## 27. జనరల్ : రాజకీయం అంటే సేవ చేయడం కానీ వ్యాపారం కాదు

ఎ. రాజకీయ నాయకులు మరియు ఇతర నాయకులకు సెక్యూరిటీ ఇచ్చే పద్దతిని సమీక్షించబడును.
బి. MLA లకు ఇతర రాజకీయనాయకులకు రాజకీయ పదవులున్న వారికీ జీతాలు, బెనిఫిట్స్ సమీక్షించబడును.
సి. జిల్లాల్లో పూలె, అంబెడ్కర్ భవనాలు
డి. ఫార్మా ఇండస్ట్రీస్ ని పబ్లిక్ సెక్టార్ లో స్థాపన.

## 28. రాజకీయం :




ఎ. సేవ చేసే వారికీ రాజకీయాల్లో మద్దతు ఇవ్వటం.
బి. బూతులు లేని రాజకీయ వ్యవస్థకి మద్దతు ఇవ్వటం
సి. సేవ చేసే రాజకీయ నాయకులకి సెక్యూరిటీ అవసరం లేదని నిరూపించడం.
డి. రాజకీయ నాయకులకి ఇచ్చే జీతం మిగిలిన రాయితీలు తగ్గించడం
ఇ. గవర్మెంట్ పేరు మీద ఇచ్చే పథకాలన్నీ కూడా ఏ.పి లో ఉన్న కులాల్లో ఉన్న నాయకుల పేరు మీద ఏర్పాటు చేయడం.
ఎఫ్. రాజకీయ నాయకులకు ఎక్సెస్ పోలీస్ సెక్యూరిటీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తాము. ఎక్సెస్ సెక్యూరిటీ స్టాఫ్ ని కంట్రోల్ చేయటం. ప్రొటెక్షన్ ఖర్చులు నాయకులే భరించేలా చేయడం .
జి. రాజకీయ నాయకులూ ఫ్రీగా వి.ఐ.పి దర్శనం, డబ్బున్న వారికీ పేదవాళ్లందరికి సమానమైన ఉచిత దర్శనం.
హెచ్. వి.ఐ.పి లకు దారీ ఇవ్వటానికి సామాన్యులను రోడ్డుపై నిలిపి ఇబ్బంది పెట్టె పద్దతికి స్వస్తి పలుకుదాం

## 29. ఆర్థిక సమానత్వం:

ఎ. పేదల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం
బి. మధ్య తరగతి వారి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం
సి. ధనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం

## 30. తీర ప్రాంత అభివృద్ధి :

2 వ అతిపెద్దదైన తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయటం.
మినీ పోర్ట్స్ ఏర్పాటుచేయడం
ఫిషింగ్ హార్బర్స్ ఏర్పాటుచేయడం
కోల్డ్ స్టోరేజ్ నిర్వహించడం.
మెకనైజ్డ్ బోట్స్ పంపిణి

## 31.ఎగుమతులకు:




ప్రాముఖ్యత : ఏ.పి నుంచి ఎగుమతులకు ప్రాముఖ్యత ఇవ్వటం. ఎగుమతుల బోర్డును ఏర్పాటు చేయటం. వ్యవసాయ ఉత్పత్తులు, హార్టికల్చర్ ఉత్పత్తులు, మినరల్స్, గ్రానైట్స్ ఎక్స్పోర్ట్ చేసే విదంగా ప్రమోట్ చేయడం.

## 32.పింక్ రెవల్యూషన్ :




పౌల్ట్రీ, మీట్, ఆనియన్స్ ప్రొడక్ట్స్ ని అభివృద్ధి చేసే ప్రణాళిక. పౌల్ట్రీ, మీట్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ని ఆర్థికంగా సహకరించటం.

## 33.గోల్డెన్ రెవల్యూషన్ :

తేనె ప్రొడక్షన్ ని పెంచడం. హార్టికల్చర్ ప్రొడక్ట్స్ ని అభివృద్ధి చేయడం.

## 34.బ్రౌన్ రెవల్యూషన్ :

అరకు ప్రాంతం లో కాఫీ ఉత్పత్తులను పెంచటం.

## 35. ఆక్వాకల్చర్ మరియు ఫిషరీస్ ని మెరైన్ లో గాని ప్లెయిన్ ప్రాంతాల్లో ఉత్పత్తులను పెంచటం:

## 36.టూరిజాన్ని అభివృద్ధి చేయడం :

AndhraPradesh TOURISM
everything's possible!


ప్రతి జిల్లాలో మినీ ఎయిర్ పోర్ట్స్ జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేయడం.

## 37.వయోవృద్ధులకు మద్దతు:




వయోవృద్ధులందరికి సోషల్ సెక్యూరిటీ కార్డ్స్ ఇవ్వబడును. అన్ని రంగాలలో వీరికి ప్రాముఖ్యత ఇవ్వబడును.
సంరక్షణ లేని తల్లిదండ్రుల సంక్షేమం కోసం వారి ఆస్తిని ప్రభుత్వము తీసుకొని వారిని సంరక్షించడం.

## 38.క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, క్రీడల అభివృద్ధి :



వ్యాయామ విద్యను ప్రాథమిక విద్య స్థాయి నుండి నిర్బంధ విద్యగా చేయునట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ కు మార్కులు కేటాయింపు బాల బాలికలకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ హాస్టల్ కేటాయింపు.
మండల స్థాయిలో అంబేద్కర్ స్టేడియం .పూలే క్లబ్ ఏర్పాటు ఆయా క్రీడలకు సంబంధించిన కోర్టుల ఎంపికలు రాజకీయాలకు ఆస్కారం లేకుండా చేయుట.
క్రీడాకారులకు ఉన్నత విద్యలో మూడు శాతం రిజర్వేషన్ వర్తింపు.
పాఠశాలలో 250 మంది విద్యార్థులు ఉన్నట్లయితే సదరు పాఠశాలకు పీడీ నియామకం చేపట్టుట. క్రీడారంగంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుట.
నేషనల్, ఇంటర్నేషనల్ లో గెలిచిన వారికీ తగిన విధంగా 5 లక్షలు నుంచి 1 కోటి వరకు ఆర్థిక పరమైన సపోర్ట్ మరియు ఇంటి స్థలాలు ఇవ్వబడును. స్కూల్స్ ఏర్పాటుచేయబడును.

## 39.ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ :



పోలవరాన్ని యుద్ధ ప్రాదిపదికమీద పూర్తి చేయబడును. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్స్ ని ప్రియార్టీ మీద పూర్తి చేయబడును.
చెరువులను, కాలువలను అనుసంధానం చేయుట. వర్షపు నీటిని వృధాకాకుండా, సముద్రములోకి పోకుండా వడిసి పట్టడం.

## 40.ప్రతి వ్యక్తికీ పని కల్పించడం :


ఉపాధి అవకాశాలను ప్రతి కుటుంబానికి కల్పించటం. అడుక్కోవటాన్ని నివారించడం. వారికి తగిన ఏర్పాట్లు చేయడం.
ట్రాన్స్జెండర్స్ : ఎలక్షన్స్ లో పోటీ చేసే అవకాశం ఇవ్వబడును. ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అవకాశం కల్పించబడును

## 41.టాక్స్ పేయర్స్:




ప్రివిలైజ్డ్ కార్డ్స్ ను టాక్స్ పేయర్స్ అందరికి ఇవ్వటం. నిజాయితీ కల టాక్స్ పేయర్స్ ని సత్కరించడం. లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రెమెంట్స్ ని అల్ టాక్స్ పేయర్స్ కి ఇవ్వటం.

## 42.ఏ.పి విభజన :




చిన్న రాష్ట్రాలకు మద్దతు
శ్రీకాకుళం నుంచి అనంతపూర్ వరకు ప్రయాణం సూదూర ప్రాంతాలకు ఉంటుంది కాబట్టి, ప్రస్తుతం రాయలసీమ ప్రాంతం కావాలని, ఉత్తరాంధ్ర కావాలని ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి ఇప్పటి నుంచి ఏ.పి స్టేట్ ని 3 రాష్ట్రాలుగా విభజించి అభివృద్ధి చేయటానికి మద్దతు ఇస్తుంది.
ఏ.పి విభజన హామీలను తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వము నుంచి రావలసిన ఆర్థిక, సాంఘిక పరమైన అన్ని తీసుకొచ్చేవరకు ఏ.పి స్టేట్ తో పాటు పనిచేస్తుంది.
విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏపీ ప్రభుత్వమే నడిపే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తుంది.

## 43.ఎలక్ట్రిసిటీ :



సోలార్ సిస్టం ని ప్రతి ఇంటికి మరియు ఆఫీస్ లకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 250 ఫ్రీ గా యూనిట్స్ ని ఇవ్వటం జరుగుతుంది.

## 44.ఎస్సీ, ఎస్టీ లకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను ఆ కమ్యూనిటీ డవలప్మెంట్ కె వినియోగించడం:

ఎస్సి. ఎస్టీ లకు ప్రత్యేకమైన పంచాయితీలను ఏర్పాటు చేయడం
ఎస్సి. ఎస్టీ పథకాల పునరుద్ధరణ :
%శీ% ఎస్సి. ఎస్టీ లకు రద్దు చేసిన జి.ఓ లను తిరిగి తీసుకు రాబడును. ఎస్సి. ఎస్టీ ల అభివృద్ధికి ప్రత్యేకమైన సదుపాయాలతో ఉన్న జి.ఓలను గతం లో రద్దు చేసారు. ఆ జి.ఓ.లను పునరుద్దించబడును.

## 45.రైట్ టు ఇన్ఫర్మేషన్ (ఆర్.టి.ఐ) ని బలోపేతం చేయుట:

ప్రతి మినిస్టరీకి ప్రత్యేకమైన విభాగము ఏర్పాటు చేయడం

## 46.అవినీతి రహిత రాష్ట్రము :

అవినీతిలో ప్రపంచములోనే 85 వ స్థానంలో ఉన్న దేశం మనది
ఈ రాష్ట్రాన్ని అవినీతి రహిత రాష్ట్రంగా తీసుకురావడానికి అవినీతి పరులకు మీడియా ద్వారా తెలియపరచడం.
సీసీ కెమెరాలని ఏర్పాటు చేయడం డిజిటలైజ్ చేయడం.
విజిలెన్సు సెల్ ని సీఎం తో సహా అన్ని క్యాడర్స్ లో ఉన్న ఎంప్లాయిస్ అందరిని కూడా ఈ పరిధిలోకి తీసుకురావడం.
లోక్ పాల్ బిల్ పరిధి లో ముఖ్య మంత్రి తో సహా అందరిని తీసుకురావడం

## 47.శ్వేతపత్రం :

అవినీతి ఆరోపణ మరియు పూర్తి ఐన కాంట్రాక్ట్స్ ను శ్వేతపత్రం లో విడుదల చేయడం
ప్రభుత్వం మీద, రాజకీయ నాయకుల మీద, ఉద్యోగుల మీద అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు శ్వేతపత్రం విడుదల చేయడం.
కాంట్రాక్ట్స్ గాని, schemes కానీ పూర్తి అయిన తరువాత దానికి సంబంధించిన వివరాలన్నీ శ్వేతపత్రం లో విడుదల చేయడం.

## 48. సిటిజెన్ ప్రమాద బీమా:

10 లక్షల రూపాయల బీమాను ఏర్పాటు చేయడం.



## 49.ఎలక్షన్స్ :

ఎన్నికలలో డబ్బు పంచే వ్యక్తులు, ఎన్నికల్లో పోటీ చేయుటకు ఆనహార్హులుగా ప్రకటించడం.
అవినీతి ఆరోపణలు రేప్, మర్డర్ అభియోగాలు మోపిన వ్యక్తుల అభియోగాలు కోర్టులో తేలేవరకు పోటీ



చేయకుండా నివారించటం.

## 50.కాలుష్య నివారణ :

సైకిల్ స్టాండ్స్ : ప్రతి గ్రామానికి ఫ్రీ గా సైకిల్స్ తో సైకిల్ స్టాండ్స్ ఏర్పాటు చేయబడును.
ఈ రాష్ట్రములో రోడ్ ప్రమాదాలు ఎక్కువ అగుచున్నవి. అదే విదంగా కాలుష్యము పెరిగిపోతుంది. డీజిల్, పెట్రోల్ వినియోగం పెరిగిపోతుంది. అందువలన ప్రతి గ్రామానికి సైకిలు స్టాండ్స్ ను ఏర్పాటు చేయడమైనది.
ప్రతి గ్రామంలో విద్యార్థుల సంఖ్యను బట్టి మగ పిల్లలకు, అడ పిల్లలకు పర్మినెంట్ గా సైకిలు స్టాండ్ ఏర్పాటు చేయబడును. అవసరాన్ని బట్టి ఆ సైకిల్స్ ను ఎవరైనా వాటిని వాడుకొని యదా స్థానం లో పెట్టవచ్చు.

## 51.పర్యావరణ పరిరక్షణ :

చెట్లు నాటడం, వర్షపు నీటి నిల్వలు ఏర్పాటు. పర్యవరణ సమతుల్యం గురుంచి వృక్షములు, జంతువుల పరిరక్షణ కోసం ప్రత్యేక పథకాలు.

## 52.వికలాంగుల అనాధ పిల్లల పరిరక్షణ :



విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారాలలో ప్రత్యేక సదుపాయాలు రాయితీలు.

## 53.మైనింగ్ మరియు ఇసుక :



ఆయా ప్రాంతాల లోని గ్రాడుయేట్లు ఐన యువతకు టెండర్స్ లో అవకాశం కల్పిస్తుంది.

## 54. కాపులు మరియు బలిజలకు 15% రిజర్వేషన్స్ (రిప్రజెంటేషన్స్) ఇస్తుంది:

కాపుల్ని బి.సి. కలపాలని కొంతమంది, కలపకూడదని కొంతమంది వ్యతిరేకిస్తున్నారు. ఇందువలన ప్రజల మధ్య అశాంతి, ద్వేష భావం పెరుగుతుంది.

రాజకీయంగా లబ్ది జరుగుతుంది కానీ , సమాజానికి నష్టం ఎక్కువ జరుగుతుంది , అందువలన ప్రతి కులానికి సమ న్యాయం జరజాలనే దృక్పధంతో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ (రిప్రజంటేషన్ ) ఇవ్వాలని " మీరెంతో మీకంతే అనే సిద్ధాంతంతో కాపుల్ని, బలిజలు 15% ఉన్నందున , వారికి 15% రిజర్వేషన్ (రిప్రజంటేషన్) ఉండాలి అని ATPP బలంగా నమ్ముతుంది.

అధికారం లోకి వచ్చిన మరుక్షణమే జనాభా ప్రాతిపదికన వారి జనాభా ప్రకారం 15 % రిజర్వేషన్స్ అమలు పరుస్తుంది.

## 55.రిజర్వేషన్ సిస్టమ్ వలన బాధ పడుతున్న OC/FC లను ABCD లుగా విభజించాలి:

ప్రస్తుత పరిస్తుతులలో OC/FC జాబితాలోని కులాలన్నిటిని కూడా A,B,C,D లు గ విభజించి జనాభా ప్రాతిపదికన ఆయా కులాలకు రావలసిన రిజర్వేషన్స్ ఇచ్చినట్లయితే మనస్పర్ధలకు తావు లేకుండా అన్ని కులాల వారు జీవించే అవకాశం ఉంటుంది. రాష్ట్రము లో ఉన్న అన్ని కులాలకు కూడా జనాభా ప్రాతిపదికన వారికి రిజర్వేషన్స్ ఇస్తూ మెరిట్ ను కూడా ఆయా కులాల్లో ఉన్న జనాభా ప్రాతిపదిక మీద ఇచ్చే రిజర్వేషన్స్ లోనే ఇవ్వాలని ప్రతిపాదిస్తుంది. అన్ని వారికి రిజర్వేషన్స్ ఇస్తూ మెరిట్ ను కూడా ఆయా కులాల్లో ఉన్న జనాభా ప్రాతిపదిక మీద ఇచ్చే రిజర్వేషన్స్ లోనే ఇవ్వాలని ప్రతిపాదిస్తుంది. అన్ని కులాల్ని జనాభా ప్రాతిపదికన మీద A,B,C,D లు గా వర్గీకరించుట వలన కులాల మధ్య అంతరాలు తగ్గుతాయి అని నమ్ముతూ, అన్ని కులాలను జనాభా ప్రాతిపదిక మీద వర్గీకరించుటకు ATTP మద్దతు పలుకుతుంది.

## 56.మహిళలకు 50% రిప్రజెంటేషన్: ATTP విధానం - ప్రమాణం

ఈ దేశంలోని మహిళలు అణగారిన వర్గాల కంటే హీనంగా జీవిస్తున్నారని, వారి హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టడానికి ప్రయత్నించిన డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కలలను నిజం చేయుట.

మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల, సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించుటకు



బహుజన పక్షపాతిగా ఈ వికృత పోకడలు గమనిస్తూ ఉంది. ఎవరి యుద్ధం వారే చేయాలన్న సూత్రం మేరకు బహుజన మహిళా విముక్తికి కట్టుబడి - మహిళలకు చట్ట సభల్లో 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడానికి, తద్వారా మహిళా సమస్యకు శాశ్వత పరిష్కారానికి కంకణం కట్టుకున్నదని ప్రమాణం చేస్తుంది.

## 57. బీసీలను సీఎం చెయ్యాలి:

బీసీని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయటమే ATTP ప్రధాన లక్ష్యం. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు దాదాపు 52 శాతం ఉన్నారు. ఇంతటి అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ బీసీలు రాష్ట్ర చరిత్రలో ఏనాడూ సీఎం కాలేదు. ప్రాబల్య కులాలుగా ఉన్న రెండు మూడు కులాల వారే నిత్యం ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకొంటూబీ సీఎం పీఠాన్ని అధిష్టిస్తుబీ ముఖ్య పదవులను కూడా ఆయా ప్రాబల్య కులాల వారే అనుభవిస్తున్నారు. కాగాబీ నిర్ణయాధికారం లేని ఏవో చిన్నా, చితకా పదవులను మాత్రం బీసీలకు కట్టబెడుతున్నారు.

బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా .. గుడిసెలను ఇంకా పూరి గుడిసెలుగా .. మురికి వాడలను ఇంకా మురికి కోపాలుగా చేస్తూ... అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పారిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన BC లను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం ఒక్కటే మనం చేయాల్సింది.

జనాభాలో 52 శాతంగా ఉన్న బహుజనులకు ఒక బీసీని ముఖ్యమంత్రిగా చేయాలన్న ధృఢ సంకల్పంతో ATPP ప్రస్థానం సాగుతుంది.

**ప్రస్తుత ప్రభుత్వాలు స్త్రీలకు ,పురుషులకు ,పిల్లలకు వేరువేరుగా స్కీమ్స్ ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల కుటుంబాల్లో విభజించి పాలించే సంస్కృతిని ఆచరిస్తున్నారు. ఈ దేశంలో వృత్తుల ప్రాతిపదికన కులాలు ఏర్పడ్డాయి కాబట్టి వారికి ఆ వృత్తులను బట్టి సెపరేట్గా ATPP మేనిఫెస్టో విడుదల చేస్తుంది. ఈ రాష్ట్రాన్ని స్వయం సమృద్ధిగా చేసి ప్రతి కుటుంబాన్ని లక్షాధికారిగా చేయటవే ATPP లక్ష్యం.**




# అన్నీ రోడ్లు కడపవైపే..

కడప, నవంబర్ 19 : గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రహదారులు పట్టుకొమ్మలు. రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినట్టు. కానీ ఇప్పుడు ఏపీలో అడుగేస్తే మడుగే అనేలా పరిస్థితి మారింది. గోతుల్లో రహదారులు వెతుక్కోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి. ఏటా గడువులు విధించడం.. గడువులు దాటిపోవడం పరిపాటిగా మారింది. రోడ్ల పరిస్థితి మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారింది. ఇటువంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రాష్ట్రంలో 115 రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇక్కడ కూడా రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలపై వివక్ష చూపడం విమర్శలకు తావిస్తోంది.ఏపీలో రోడ్ల గురించి ఎంత చెప్పినా తక్కువే. గోతులు తేలిన రహదారులపై ప్రయాణించే వారిలో జగన్ ప్రభుత్వాన్ని శాపనార్ధాలు పెట్టినోళ్లు ఉండరంటే అతిశయోక్తి కాదు. కానీ జగన్ సర్కార్ ఇవేవీ పట్టించుకోవడం లేదు. తమకు నచ్చిన రీతిలో ముందుకు సాగుతోంది.రోడ్ల మంజూరు, మరమత్తులు విషయంలో సైతం తన మార్కు రాజకీయం చూపుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రపై వివక్ష కొనసాగుతోంది. రాష్ట్రంలో 115 రోడ్లను ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద పక్కా రహదారులుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 13 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రోడ్లు కేటాయించాల్సి ఉండగా.. సీఎం జగన్ తో పాటు సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాలకు పెద్దపీట వేయడం విశేషం.ఏపీకి మొత్తం 115 రహదారులు మంజూరయ్యాయి. అందులో సీఎం జగన్ సొంత జిల్లా కడపకు 35 రహదారులను కేటాయించారు. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత జిల్లా చిత్తూరుకు 15 రహదారులు కేటాయించారు. మిగతా రహదారులను.. మిగిలిన జిల్లాలకు సర్దేశారు. కానీ ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు కేటాయించింది 8 రహదారులే.ఇందులో శ్రీకాకుళం జిల్లాకు ఒకే ఒక రహదారిని పరిమితం చేశారు. విశాఖ జిల్లాకు రెండు రహదారులను కేటాయించారు. విజయనగరం జిల్లాకు మాత్రం ఐదు రహదారులను కేటాయించి పర్వాలేదనిపించుకున్నారు. అయితే జగన్, పెద్దిరెడ్డిల సొంత జిల్లాలోని రోడ్లు పాడయ్యాయా? కేంద్రం కేటాయించిన రహదారుల పనులు వీరు జిల్లాల కేనా? మిగతా జిల్లాలను పరిగణలోకి తీసుకోరా? అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర పై వివక్ష చూపడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జగన్ హయాంలో ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిదిరి అప్పలరాజు ఆర్భాటపు ప్రకటనలు చేస్తుంటారు. అటువంటి వారు ఎక్కడికి వెళ్లారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# బాలినేనికి పొగబెడుతున్నారా...?




ఒంగోలు, నవంబర్ 19 : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి వైసీపీలో ఎసరు పెట్టే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఒక పద్ధతి ప్రకారం బాలినేనిని పార్టీ నుంచి బయటకు పంపించాలని ప్లాన్ జరుగుతున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా బాలినేని పై హై కమాండ్ అనుమానపు చూపులు చూస్తోంది.ప్రకాశం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా బాలినేని వర్గాలను ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించింది. వారందరిపై సస్పెన్షన్ వేటు వేస్తూ వస్తోంది. ఇప్పుడు వైసీపీ కీలక నేత వైవి సుబ్బారెడ్డి ప్రకటనతో.. బాలినేని శ్రీనివాస్ రెడ్డికి పొమ్మనలేక పొగ ప్రారంభమైందని వార్తలు వినిపిస్తున్నాయి.గతంలో ప్రకాశం జిల్లా అంతటా బాలినేని హవా నడిచేది. గత రెండు ఎన్నికల్లో ఏ నియోజకవర్గంలో నుంచి ఎవరిని బరిలో దించాలి? అన్నది బాలి నేనే నిర్ణయించేవారు. జగన్ సైతం ఆయనకు అంత గౌరవం ఇచ్చేవారు. అలాంటిది ఇప్పుడు ఆయన ప్రతిష్ట మసకబారింది. రెండేళ్ల కిందట మంత్రివర్గ విస్తరణలో తనకు మళ్ళీ అవకాశం దక్కుతుందని బాలినేని భావించారు. కానీ హై కమాండ్ పెద్దగా పట్టించుకోలేదు. అటు తరువాత సమన్వయ బాధ్యతలు వహిస్తున్న నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి తిరుగుబావుట ఎగురవేశారు. దీంతో సమన్వయకర్త బాధ్యతల నుంచి బాలినేని తప్పుకున్నారు.అయితే వైవి సుబ్బారెడ్డి రూపంలో బాలినేని ఆధిపత్యానికి ఎక్కడికక్కడే గండిపడుతూ వస్తుంది. తనను రాజకీయంగా దెబ్బ కొట్టాలని వైవి ప్రయత్నిస్తున్నారని పలుమార్లు సీఎం జగన్కు బాలినేని ఫిర్యాదు చేశారు. ఒకటి రెండుసార్లు పంచాయితీ నడిచినా.. బాలినేని కి మాత్రం పూర్వ గౌరవం దక్కడం లేదు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బాలినేని అనుచరులుగా భావిస్తున్న నేతలను హై కమాండ్ క్రమశిక్షణ చర్యలు కింద సస్పెండ్ చేసింది. అంతటితో ఆగకుండా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా.. అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను వైసీపీ హై కమాండ్ ఖరారు చేస్తోంది. తనను కనీసం సంప్రదించకుండా ఏకంగా అభ్యర్థుల పేరు ప్రకటించడం ఏమిటని బాలినేని అసంతృప్తికి గురయ్యారు. ఇటీవల నకిలీ స్టాంపుల కుంభకోణంలో ఎదురైన పరిణామాలతో తన సెక్యూరిటీని సైతం సరెండర్ చేశారు. చివరకు సీఎంవో కలుగజేసుకుని సమస్యను పరిష్కరించింది. రెండేళ్లుగా బాలినేని వ్యవహరించిన తీరుపై జగన్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైవి సుబ్బారెడ్డి తాను ఎంపీగా పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో ఒంగోలు రాజకీయాలపై ఫుల్ క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఒకే వర్గంగా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి పోటీకి సిద్ధపడుతున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైవి సుబ్బారెడ్డి ప్రకటన చేయడంతో వైసిపి హై కమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల క్రమం చూసుకుంటే బాలినేనికి వైసీపీ నుంచి ఎసరు ప్రారంభమైందని టాక్ నడుస్తోంది. కొద్ది రోజుల్లో దీనిపై ఫుల్ క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి












# ఇంటికి వెళ్లి మరీ సున్నా మార్కులు

నెల్లూరు, నవంబర్ 19 : ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్లు రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నరన్న విమర్శలు వస్తున్నాయి. దీనికి తగ్గట్లుగానే పలు ప్రాంతాల్లో వైసీపీ విషయంలో వారు చేస్తున్న కార్యక్రమాలు వైరల్ అవుతన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని వాలంటీర్లు చేసిన పని అందర్నీ ఆశ్చర్య పరిచింది. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ప్రజలకు ఇష్టమున్నా లేకపోయినా తమ ఇళ్లపై వైసిపి జెండా ఎగరాల్సిందేనని ఆదేశాలు జారీ చేస్తున్నారు స్థానిక నాయకులు. ఇంటిపైన వైసీపీ జెండా కట్టించుకోకపోతే ప్రభుత్వము నుంచి వచ్చే సంక్షేమ పథకాలను తొలగిస్తామని వాలెంటరి ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారు. వలంటీర్లు తమ పరిధిలో ఉన్న 50 ఇళ్లకు వెళ్లి జెండాలు కట్టిస్తున్నారు. 'చంద్రబాబు అమలు చేసిన పథకాలు ఎలా ఉన్నాయి? జగన్ అమలు చేస్తున్న నవరత్నాలు ఎలా ఉన్నాయి?' అని ప్రశ్నిస్తున్నారు. ఈ పరీక్షలో జగన్‌కు పదికి పది మార్కులు, చంద్రబాబుకు సున్నా మార్కులు వేయకపోతే పథకాలు రావని కొందరు గ్రామ వలంటీర్లు బెదిరింపులకు దిగుతున్నారు. చివరగా జగన్ పరిపాలన బాగుందని ఆ ఇంట్లోవారితో చెప్పించి, అందుకు సాక్ష్యంగా ఓ సెల్ఫీదిగి.. వైసీపీ నాయకుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేస్తున్నారు. ఆపు బాబు నాటకం ...జగనే మా నమ్మకం అనే స్టాంపును గ్రామాల్లో ఉన్న ఇండ్లకు కొందరు స్థానికులు వద్దంటున్నా కూడా బలవంతంగా వాలంటీర్లు వేస్తున్నారు. అంతటితో ఆగకుండా వాటిని సెల్ఫి తీసి సంతకం చేసి సోషల్ మీడియా గ్రూపులలో పోస్టు చేస్తున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది . స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అంతా పార్టీ పెద్దలకు సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి తెలిసే జరుగుతోందా..? లేక మండల నాయకులు అత్యుత్సాహంతో వాలంటీర్ల ద్వారా ఇలా చేస్తున్నారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రజలు వైసీపీకి అనుకూలంగా ఉన్నారో, లేదో తెలుసుకోవడానికి వలంటీర్లతో ఇలా బలవంతపు సర్వే చేయిస్తున్నారు. దీనికోసం మండలానికో కన్వీనర్‌ను వైసీపీ ఏర్పాటు చేసింది. చాలామంది వలంటీర్లు ఇష్టం లేకుండానే ఈ సర్వేలో పాల్గొని, సెల్ఫీ దిగుతున్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఓ క్రాంటాక్టు ఉద్యోగి వద్దకు వలంటీరు వెళ్లి 'నువ్వు కూడా ఫొటో దిగాలి. లేకపోతే ఉద్యోగం నుంచి తొలగించాలని వైసీపీ నాయకులకు చెబుతా..' అని బెదిరించారు. ఇంటికి కచ్చితంగా వైసీపీ జెండా కట్టి, సెల్ఫీ దిగాలనడంతో సదరు ఉద్యోగి ఆ పని చేయక తప్పడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై ఆర్బికే సిబ్బందికి శిక్షణ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ :- దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డి పాపకుమారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆర్ బి కే సిబ్బంది అందరికీ క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్ మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంట కోత ప్రయోగాలను సీసీఈ యాప్ లో నమోదు చేయాలని, అదేవిధంగా ఫిజికల్ గా ఫార్మ్ కూడా ఫిల్ చేయాలని డివైఎస్ఓ షేక్ ఆయూబ్ సూచించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి, డివైఎస్ఓ షేక్ ఆయూబ్, ఏయస్ఓ సుహర్సన్, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శనీయం ఆయన జీవితం...

- ఆచరణీయం ఆయన చూపుతున్న మార్గం...
- అభినందనీయం ఆయన సేవాతత్పరత...
- యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అభినవ అంబేద్కర్
- డాక్టర్ కటికల శివభాగ్యరావు సాధించిన విజయాలు...



**డాక్టర్ కటికల శివ భాగ్యారావు...** ఈ పేరు వినగానే బహుజనులు ఆత్మాభిమానం తో పొంగిపోతారు. హక్కులు అడుక్కుంటే రావని కొట్లాడి సాధించుకోవాలని బడుగు జీవుల కు త్రోవ చూపుతున్న బాటసారి ఆయన. అధిక జనాభా ఉన్న వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా ఒక్కో అడుగు వేయడమే కాకుండా ఆయా వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్న తలంపుతో పదహారు సంస్థలను స్థాపించి వాటి ద్వారా వచ్చే లాభాలను తిరిగి ఆ వర్గాల అభ్యున్నతి కోసం సోషల్ ఇంజనీరింగ్ పద్దతిలో చారిటీ కార్యాక్రమాలకు వినియోగిస్తున్న మహా మనీషి డాక్టర్ కటికల శివ భాగ్యారావు.

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడిలో 1960 లో ఓ నిరుపేద కుటుంబంలో కీర్తిశేషులు శ్రీ రామకోటి కాంతమ్మ పుణ్య దంపతులకు మొదటి సంతానంగా పుట్టిన శివ భాగ్యారావు తాను అనుభవించిన పేదరికం మరెవ్వరూ అనుభవించరాదని నిరంతరం పేదల అభ్యున్నతి కోసం తపించే వ్యక్తి. కష్టపడి చదివి అత్యున్నతమైన ఇండియన్ రెవిన్యూ సర్వీస్ లో ఉద్యోగం సాధించి, ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ లో గొప్ప హెూదాను త్యజించి, నిరుపేదవరాల ఉన్నతికి నడుం కట్టి ఎన్నో ...ఎన్నెన్నో సంస్థలకు రూపకల్పన చేసి వారి రాజకీయ చైతన్యం కోసం, బలహీన వర్గాల వారి సమస్యల సాధనకు వేదిక ఏర్పాటు కోసం వారికి ప్రశ్నించే గొంతుకగా స్నేహ టివి, మాస్టర్ కి టీవీ చానల్స్, ప్రజాపాలన దిన పత్రిక ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో బహుజనుల గొంతుక కు వేదిక చేసి మీడియాలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. " పుస్తకం లేకుండా చదువు ఆగకూడదు" అన్న సత్సంకల్పంతో విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్ లు పంపిణీ చేయడం తో ప్రారంభమైన సేవా కార్యక్రమాలు, నిరుపేద గ్రామీణ మహిళల్లో ఆర్థిక క్రమశిక్షణ పెంపొందాలని స్నేహ క్లబ్, స్నేహ మ్యాక్స్, స్నేహ వాణి, యువతకు పెళ్లి సంబంధాల కోసం కమీషన్ లాంటివి ఆశించకుండా స్నేహ మ్యారేజ్ బ్యూరో, నిరు పేదలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ లో అమ్మకాలు చేయడానికి బహుజన బజార్ ను, అణగారిన వర్గాల నాయకుల చరిత్రలు అందరికి తెలియాలని బహుజన బిజినెస్ పేజెస్ ఇలా ఒకటికాదు రెండు కాదు 16 సంస్థలు స్థాపించి వాటి ద్వారా వచ్చే లాభాలను తిరిగి సేవా కార్యక్రమాలకు సోషల్ ఇంజనీరింగ్ పద్ధతిలో వాడడం ఆయన సేవాగుణానికి తార్కాణం. అణగారిన వర్గాలకు ప్రశ్నించే గొంతుకగా స్నేహ ఛానల్, ప్రజాపాలన దిన పత్రిక, మాస్టర్ కీ ఛానల్ ను ఏర్పాటు చేసి వారి సమస్యలపై పోరాటం చేస్తూనే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ను స్థాపించి జనాభా లో మేమెంతో చట్టసభల్లో మాకంత వాటా కావాలంటూ పోరాటానికి సిద్ధమయ్యారు. సామాజిక సేవా కార్యక్రమాలు, మీడియా ఏర్పాటు తో పాటు రాజకీయ పార్టీని స్థాపించారు. కారు చీకట్లలో వెలుగు రేఖలా అల్ తెలుగు ప్రజాపార్టీ పారదర్శకత ,జవాబుదారీ పాలనకై ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సమూలమైన మార్పు కోసం నడుం బిగించిన సేవాతత్పరుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావుకు రాజకీయ రంగంలో కూడా ఘనమైన ఆహ్వానం లభిస్తుందని ఆశిద్దాం....


# నిన్న బీజేపీ...ఇవాళ టీడీపీ

# టీటీడీతో సవాల్‌కు సై...



తిరుపతి, నవంబర్ 19 :తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి పై టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. ధర్మారెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానని, సమయం, వేదిక ఎప్పుడు చెప్పినా తాను సిద్ధమని సవాల్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని.. ఆయనకు అర్హత లేదని తెలిసినా.. ఈవోగా నియమించారని విమర్శించారు. ఢిల్లీ కేంద్రంగా రక్షణశాఖలో ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేశారని, ధర్మారెడ్డిది మున్సిపాలిటీలో సర్వేయర్ స్థాయి మాత్రమేనని అన్నారు. టీటీడీ ఇంఛార్జ్ ఈవో ధర్మా రెడ్డి ఒక దొంగ.. ఒక బ్రోకర్ అని విమర్శించారు. టీటీడీ ఈవో నియామకానికి సంబంధించి చల్లా కొండయ్య కమిషన్ నిర్ణయాలను ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ ఆమెదించిందని గు?తుచేశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తర్వాత టైటిఫిలో ధర్మారెడ్డి వోఎస్డీగా నియమితులయ్యాడు.. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత కొత్త పోస్ట్ సృష్టించి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమించారు. వైఎస్ కుటుంబం కోసం ఢిల్లీలో చక్రం తిప్పే ధర్మారెడ్డికి తిరుమలలో ఉద్యోగం ఇచ్చారు అని విమర్శించారు. 1987 చట్టం ప్రకారం ఈవో, జేఈవో ఉండగా అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. దీనికి అసెంబ్లీ ఆమోదం ఉందా..? అసెంబ్లీ ఆమోదం లేదు కాబట్టే ధర్మారెడ్డి ఒక దమ్మీ అని స్పష్టం చేశారు. రక్షణ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ అయిన ధర్మారెడ్డి తన స్థాయి ప్రిన్సిపల్ సెక్రటరీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు.. తహసీల్దార్, ఆర్డీవోగా కూడా పని చేయని ధర్మారెడ్డికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా అర్హత లేదని స్పష్టం చేశారు. ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఒక ఫేక్ ఆఫీసర్ అన్నారు. రూ. 4వేల కోట్లున్న తిరుమల బడ్జెట్ కు ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ ఆఫీసర్ ను అధికారిగా చంద్రబాబు వేశారు ఐ.ఆర్.ఎస్ అధికారి ఉంటే దేవస్థానం డబ్బులు దొంగిలించడానికి వీలు ఉండదు కాబట్టి ఒక ఛార్టర్డ్ అకౌంట్ గా ఉన్న ఆఫీసర్ ను చీఫ్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించారు అని గుర్తుచేశారు. టీటీడీకి తన వల్లే డొనేషన్లు వస్తున్నట్లుగా ఈవో ధర్మారెడ్డి చెప్పడం సిగ్గుచేటని ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని చూసి ప్రేమతో డోనేషన్లు ఇస్తుంటే.. తన వల్లే వస్తున్నాయని చెప్పుకోవడం ఏమిటన్నారు. నాలుగేళ్లలో 16 వేల కోట్ల రూపాయల నిధులను ఇష్టనుసారం ఖర్చు పెట్టారు.. ప్రతీ లెక్కా తేల్చుతాం.. అని వార్నింగ్ ఇచ్చారు. తిరుమల అభివృద్ధి కోసం చంద్రబాబు నిబద్దతతో పనిచేశారని తెలిపారు. అయితే, ఇప్పుడు తిరుమలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవిలపై విచారణ జరపాలన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యలో ధర్మారెడ్డికి కూడా సంబందం ఉందని ఆనం ఆరోపంచారు. వివేకానంద రెడ్డి కూతురు సునీతానే ఈ విషయం చెప్పిందన్న ఆయన.. సెంట్రల్ సర్వీసెస్ లో ఉన్న ధర్మారెడ్డికి ఢిల్లీలో వైఎస్ అవినాష్ రెడ్డి ఇంట్లో ఏం పని అని ప్రశ్నించారు. త్వరలో వీఆర్ఎస్ తీసుకొని ధర్మారెడ్డి.. నంద్యాల లోక్ సభ స్థానం నుండి వైసీపీ తరపున బరిలోకి దిగాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో సీఎం వైఎస్ జగన్ కు బ్రోకరేజ్ చేస్తున్న ధర్మారెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# నాలుగేళ్లలో 4 వేల కోట్ల డిపాజిట్లు...



తిరుమల, నవంబర్ 19 : తిరుమల వెంకన్న ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. ఈ మధ్యకాలంలో గణనీయంగా పెరిగిన భక్తుల రద్దీతో పాటు హుండీ ఆదాయం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఆపద మొక్కుల స్వామికి కానుకలు సమర్పించే భక్తులు తిరుమలేశుడి ఆస్తుల విలువను పెంచుతున్నారు. వెలకట్టలేని బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం కాగా గత నాలుగేళ్లలో శ్రీవారి ఆస్తుల విలువ రికార్డు స్థాయిలో నమోదు అయ్యింది. 2019 జూన్‌కు ముందు తిరుమలేశుడికి బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్ డిపాజిట్లు, గోల్డ్ డిపాజిట్‌లను టీటీడీ ఈవో ధర్మారెడ్డి ప్రకటించారు. టీటీడీకి ఉన్న 24 బ్యాంకు ఖాతాల్లోని ఫిక్స్ డిపాజిట్లు, గోల్డ్ డిపాజిట్ల వివరాలను వెల్లడించారు. 2019 జూన్ 30 వరకు రూ. 13025.09 కోట్ల ఫిక్స్ డిపాజిట్లు ఉండగా, 2023 అక్టోబర్ 31 నాటికి రూ. 17,816.15 కోట్లకు చేరుకున్నాయి. దీంతో గత నాలుగేళ్లలో శ్రీవారి ఆదాయం బ్యాంక్‌ల్లోని ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ. 4791.06 కోట్లకు పెరిగింది. ఇక బంగారు డిపాజిట్లు కూడా గణనీయంగా పెరిగాయి. టీటీడీ గోల్డ్ డిపాజిట్లు రెండు బ్యాంకుల్లో ఉన్నట్లు స్పష్టం చేసిన ఈఓ 2019 జూన్ 30 వరకు 7339.74 కేజీలు ఉండగా 2023 అక్టోబర్ 31 నాటికి 11,225.66 కేజీల బంగారం గోల్డ్ డిపాజిట్‌లుగా ఉంది. గత నాలుగేళ్లలో 3885.92 కేజీల బంగారం అదనంగా శ్రీవారి పేరుతో.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్లు ఉన్నాయి. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 10786.67 కేజీలు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో 438.99 కేజీల గోల్డ్‌నుటీటీడీ డిపాజిట్ చేసింది. టీటీడీ పాలన, శ్రీవారి ఆస్తులపై పలు ఆరోపణలు అనుమానాలు వ్యక్తం చేసిన టీడీపీ నేతల కామెంట్స్ పై స్పందించిన టిటిడి ఈవో బ్యాంకుల్లో ఉన్న ఫిక్సిడ్ డిపాజిట్లు, బంగారు డిపాజిట్లు వివారాలు ప్రకటించాల్సి వచ్చింది. టీటీడీ పాలనపై ఆరోపణలు చేసిన టీడీపీ నేతలను కూడా టీటీడీ ఈఓ ధర్మారెడ్డి చర్చకు ఆహ్వానించారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు...

**బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్..**




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : మాధక ద్రవ్యాల మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచురించిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై అవగాహన పోస్టర్ ను శనివారం బద్వేల్ అర్బన్ సి ఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రగ్స్ మాదకద్రవ్యాలను నిరోధించడానికి ప్రత్యేక కేంద్రకరణతో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు మాదకద్రవ్యాల మత్తులో చెడు వ్యాసాలకు బానిసలుగా మారుతున్న యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన సదస్సుల కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామం అన్నారు పోలీస్ డిపార్ట్మెంట్ కూడా ఇటువంటి కార్యక్రమాలకు సహకరిస్తుందని చెప్పారు మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా బాధ్యత గల పౌరుడిగా తమ దృష్టికి తెస్తే వాటిని హరి కడతామని వారు చెప్పారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ...... రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో చాప కింద నీరు లాగా డ్రగ్స్ మాదక ద్రవ్యాలు మద్యాన్ని యువత నిత్యం చేస్తున్నారని వారు చెప్పారు వీరిలో అత్యధిక మంది యువత విద్యార్థులు ఉండటం ఆందోళనకరమైన విషయమని వారు తెలిపారు ఇటువంటి విషయాలపై విద్యార్థుల యువత తల్లిదండ్రులు పోలీస్ డిపార్ట్మెంట్ వారు లోతుగా పరిశీలన చేయాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో గంజాయి వంటి వాటికి కూడా యువత బానిసలు అవుతున్నారు అని వారన్నారు విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు పాల్పడుతూ వారు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, కిరణ్, పాల్గొన్నారు

# సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి.): ఈ నెల 20వ తేదీన అనగా సోమవారం నరసరావుపేట నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సాధికార యాత్ర ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 4:00 గంటలకు నరసరావుపేటలో జరగనున్న నేపథ్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తమ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకే సామాజిక సాధికార యాత్ర అని చెప్పారు. పట్టణంలో మరియు ప్రతి గ్రామం నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నరసరావుపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4:00 గంటలకు ఎస్ ఆర్ కే టి కాలనీ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతారన్నారు. సాయంత్రం 6:00 గంటలకు పల్నాడు బస్టాండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభలో జగనన్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చేసిన మంచిని వివరిస్తారన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

# పాదయాత్ర ఎప్పుడు చినబాబు



రాజమండ్రి, నవంబర్ 19 :నారా లోకేష్ పాదయాత్ర ఎప్పుడు ప్రారంభిస్తారు? అసలు యువగళం తిరిగి మొదలవుతుందా? లేదా? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్ లో ఇదే చర్చ నడుస్తోంది. చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ 10న లోకేష్ పాదయాత్రను నిలిపివేశారు. ప్రస్తుతం చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చారు. కానీ ఇంతవరకు లోకేష్ పాదయాత్రను తిరిగి ప్రారంభించలేదు. దీంతో పాదయాత్ర ప్రారంభించే ఉద్దేశం ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. ఈ ఏడాది జనవరి 27న కుప్పంలో లోకేష్ పాదయాత్రను ప్రారంభించారు. రాయలసీమలో సక్సెస్ ఫుల్ గా పాదయాత్రను పూర్తి చేశారు. ప్రారంభంలో వైసీపీ నేతల నుంచి ఇబ్బందులు ఎదురైనా.. అధిగమించి పూర్తి చేయగలిగారు. కోస్తాలో అడుగుపెట్టారు. అక్కడ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. సరిగ్గా పశ్చిమగోదావరి జిల్లా శివారుకు వెళుతున్న తరుణంలో చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. అప్పటినుంచి పాదయాత్ర నిలిపివేశారు. చంద్రబాబు జైల్లో ఉన్నంతకాలం న్యాయ నిపుణులతో చర్చలు అంటూ ఢిల్లీలో కాలం గడిపారు. మధ్యలో ఒకసారి వచ్చి పాదయాత్ర షెడ్యూల్ ను సైతం ప్రకటించారు. సీనియర్ల వారించడంతో తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు. కానీ ఇప్పుడు చంద్రబాబు బయటకు వచ్చిన పాదయాత్ర చేసేందుకు మొగ్గు చూపకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ఎందుకు పాదయాత్ర ప్రారంభించడం లేదు? అన్న చర్చ టిడిపి శ్రేణుల నుంచి వ్యక్తం అవుతోంది. తెలుగుదేశం పార్టీకి వారసుడిగా లోకేష్ తెరపైకి వచ్చారు. తండ్రి అరెస్టతో క్రియాశీలక పాత్ర పోషించారు. అయితే ఇది చాలదని.. రాజకీయ ప్రత్యర్థులను అధిగమించాలంటే ఇంతకుమించి చేయాల్సి ఉంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. లీడర్ గా నిరూపించుకునేందుకు ఇది సరైన సమయం అని.. దూకుడుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని.. ఎన్నికలకు మరో మూడు నెలల వ్యవధి ఉందని.. ఈ సమయంలో ఇలా ఉంటే ఎలా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. లోకేష్ పాదయాత్రకు సంబంధించి తూర్పుగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో పెండింగ్ లో ఉన్నాయి. ఇంకా సుమారు వెయ్యి కిలోమీటర్లు లోకేష్ నడవాల్సి ఉంది. రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిచిపోయింది. ఇచ్ఛాపురం వరకు కొనసాగాలంటే కనీసం వంద రోజులు పాటు నడవాల్సి ఉంటుంది. అంటే ఈ లెక్కన మార్చి వరకు పాదయాత్ర కొనసాగించాల్సి ఉంటుంది. కానీ లోకేష్ లో ఎటువంటి చలనం లేదు. ఒకవేళ చంద్రబాబుకు రెగ్యులర్ పై లభించి.. రాజకీయ కార్యకలాపాలు ప్రారంభిస్తేనే లోకేష్ పాదయాత్ర ప్రారంభించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పాదయాత్ర ఎప్పుడు మొదలుపెడతారో.. ఒక ప్రత్యేక ప్రకటన చేస్తే బాగుంటుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మరి టిడిపి హై కమాండ్ ఏం చేస్తుందో చూడాలి.

## ఐదు కోట్ల ఆంధ్రులను పాలించేది..

# అవినీతి చరిత్ర ఉన్నవారేనా ..?

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ ఏపీ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): అయిదు కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించడానికి అవినీతి చరిత్ర లేని నాయకుడే దొరకడం లేదా అని ప్రశ్నించారు ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక అత్యంత దీన పరిస్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను పరిపాలించడానికి ఈ అవినీతి చరిత్ర కలిగిన నాయకులే దిక్కు కావడం దురదృష్టకరం అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తులే నువ్వు దొంగ అంటే నువ్వే దొంగ అనుకుంటూ ఒకరి మీద ఒకరు దుమ్మెత్తు పోసుకుంటూ చివరికి జైళ్లలో వేసేంతవరకు వెళ్లిన నాయకులు మన పాలకులుగా ఉండడం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఖర్మ గాక ఇంకేమిటి అన్నారు . ఇప్పటి వరకు పాలించిన నాయకులు ఒకరి అవినీతి గురించి మరొకరు పుస్తకాలు రాసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో అవినీతి ఆరోపణలపై జగన్, నేడు చంద్రబాబు అవినీతి విషయంలో జైలుకు వెళ్ళాల్సి వచ్చిన విషయం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఒక నాయకుడేమో తాను నిర్మించుకున్న ఇంటి స్థలమే అక్రమంగా ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని, మరొక నేత ఆయన పై కోడి కత్తితో దాడి చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకోలేని అసమర్ధ స్థితిలో పాలన సాగిస్తున్నాడన్నారు. ఇకనైనా రాష్ట్రంలో మార్పు రావాలని నిజాయితీగా, పారదర్శకంగా పాలన సాగించడానికి అత్యున్నత ప్రమాణాలతో, విద్యావంతుల నాయకత్వంలో, అణగారిన వర్గాలకు అధికార పీఠం దక్కాలన్న సత్సంకల్పం తో వస్తున్న ఆల్ తెలుగు ప్రజా పార్టీని ప్రజలు ఆదరించాలని, ఆశీర్వదించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఓట్ల పంచాయితీకి ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

వీటిపై అభ్యంతరాలకు డిసెంబర్ 9 వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 10 నుంచి 26 వ తేదీ వరకూ అభ్యంతరాలను పరిష్కరించేందుకు గడువు పెట్టారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 4 వ తేదీ వరకూ బీఎల్ వో ల వద్ద ఉన్న వర్కింగ్ కాపీ వెరిఫికేషన్ ఉంటుంది. జనవరి 5వ తేదీన ఫైనల్ ఎన్ఎన్ఆర్ విడుదల చేయనున్నారు. ఈ లిస్ట్ ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి. అయితే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నందున ఎలాంటి సమస్యలు రాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024 కోసం పరిశీలకులుగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను నియమించింది. ఓటర్ల జాబితాలోని లోపాలు సరిదిద్దేలా జిల్లా ఎన్నికల అధికారులకు పరిశీలకులు దిశానిర్దేశం చేయనున్నారు. ఆయా అంశాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి పరిశీలకులు రిపోర్ట్ ఇవ్వనున్నారు. ప్రతి జిల్లాలో డిసెంబర్ 9 లోగా ఓసారి, డిసెంబర్ 10 నుంచి 26వ తేదీలోగా రెండోసారి, డిసెంబర్ 27 నుంచి జనవరి 4వ తేదీలోగా మూడోసారి పర్యటించనున్నారు. స్థానికంగా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల పరిశీలకులుగా ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును నియమించారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలకు బి.శ్రీధర్‌ను నియమించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలకు ఎన్.యువరాజ్ ఎంపిక చేసింది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు పోలా భాస్కర్‌ను నియమించింది ఈసీ. కర్నూలు, అనంతపురం, నంద్యాల, సత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలకు డి.మురళీధర్‌ను ఎన్నికల సంఘం పరిశీలకులుగా ఎంపికయ్యారు. రాష్ట్రంలో ఆయా పార్టీలు చేస్తోన్న ఆరోపణలపై ఎన్నికల పరిశీలకుల నియామకం ద్వారా చెక్ పడుతుందేమో వేచిచూడాలి.

## శ్రీసీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించిన గ్రంధి



భీమవరం, నవంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :హిందూ ధర్మప్రచార వారోత్సవాలలో నిర్వహిస్తున్న భద్రాద్రి రామయ్య రథయాత్రలో భాగంగా స్థానిక జెపి రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలను అందించారు. భద్రాచలం ఆలయ ఈవో అనుపోజుల రమాదేవి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసుకు స్వాగతం పలికి శేషావస్త్రాన్ని కప్పారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఆలయ ఈవో రుద్రరాజు గంగాశ్రీదేవీ, ఛైర్మన్ మంతెన రామ్ కుమార్ వర్మ, పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీపతిరాజు ,శ్రీనివాసరాజు ,స్వామి, సాయిబాబు, నాయకులు మానేపల్లి నాగన్న బాబు, రేవూరి గోగురాజు, కొప్పర్తి వీర రాఘవులు, ఏఎస్ రాజు, తిరుమాని ధనుంజయ, కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
WE DARE ... to achieve what we wish
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు:
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS ఛైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

నవ వసంతాల ఆంధ్రప్రదేశ్ అంధకారంలోనే మ్రగ్గుతుంది..
గత రెండు ప్రభుత్వాలు కులాల, మతాల, వర్గాల పోరు తప్ప

## సాధించిందేంటి...?

కూల్చివేతలు, వేధింపులు, లంచాలు, అవినీతి, రౌడీయిజం

## ఇదేనా మన ఆంధ్రప్రజల భవిష్యత్....

అందుకే వస్తోంది నవ ఆంధ్రవనికి

### కారు చీకట్లలో వెలుగు రేఖ

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.